17వ
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
సోమవారం,18 మార్చి 2024
1

ఎన్నికల కంట్రోల్ రూమ్ పరిశీలించిన జిల్లా కలెక్టర్

ఏలూరు,మేజర్‌న్యూస్ : రాబోయే సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లా కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి ఎన్నికల కంట్రోల్ రూమును ఆదివారం కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్, జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణితో కలిసి పరిశీలించారు. అదేవిధంగా మీడియా మానిటరింగ్ సెల్ సందర్శించారు.

మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ సెల్ ఏర్పాటుపై సంబంధిత అధికారులకు తగు సూచనలు చేశారు ఈ విభాగంలో పనిచేసే సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండి వారికినిర్దేశించిన ఎన్నికల విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని తెలిపారు. కలెక్టర్ వెంట అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ టి.శ్రీపూజ, డిఆర్ఓ డి.పుష్పామణి,ఆయా నియోజక వర్గాల రిటర్నింగ్ అధికారులు ఎన్.ఎస్.కె.ఖాజావలీ,యం.ముక్కంటి,కె.అద్ద య్య,వై.భవాని శంకరీ,కె.భాస్కర్, కలెక్టరేట్ ఏవో కె.కాశీ విశ్వేశ్వరరావు వున్నారు.

పోలీసుల స్పందన రద్దు

ఏలూరు,మేజర్‌న్యూస్ : రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నియమావళి అమలులో ఉన్న నేపథ్యంలో జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించే స్పందన కార్యక్రమం రద్ద యింది. ఈ విషయాన్ని జిల్లా ఎస్పీ డి మేరీ ప్రశాంతి ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

ఇక తేలాల్సింది పోలవరం, కైకలూరు లెక్క?

ఒకటి జనసేనకు,మరొకటి బీజేపీకి అంటూ ఊహాగానాలు
ఎటూ తేలని పార్లమెంటరీ స్థానాల పరిస్థితి

ఏలూరు,సూర్యబ్యూరో : ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని ఏలూరు, నరసాపురం పార్లమెంటరీ నియోజకవర్గాల పరిధిలో గల అన్ని అసెంబ్లీ, రెండు పార్లమెంట్‌సీట్లఅభ్యర్థులను అధికార వైఎస్ఆర్సిపి ప్రకటించింది. ఇక 14 అసెంబ్లీ స్థానాలకు గాను టిడిపి- జనసేన- బిజెపి ఉమ్మడి అభ్యర్థుల జాబితాలో 12 స్థానాల్లో టిడిపి,జనసేన అభ్యర్థులను ప్రకటించింది.కానీ ఇంకా సర్వే పేరుతో 2 సీట్ల పంచాయితీ తేల్చ లేదు. అదేవిధంగా ఏలూరు, నర్సాపురం ఎంపీ అభ్యర్థులను కూడా టిడిపి – బిజెపి – జనసేన కూటమి తేల్చలేదు. నరసాపురం పార్లమెంటరీ స్థానం నుండి టిడిపి అభ్యర్థిగా ఎంపీ కనుమూరి రఘురామకృష్ణంరాజు పోటీ చేస్తారని అంటున్నారు. ఏలూరు సీటు విషయంలో స్పష్టత రావడం లేదు. బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి సీటు కోసం ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తున్నారు. ఇటీవల ఆత్మీయ సమావేశం నిర్వహించారు.సీటు ఇవ్వకపోతే ఇండిపెండెంట్‌గా రంగంలోకి దిగే అవకాశాలు కనిపిస్తున్నాయి.

కాగా14 అసెంబ్లీ స్థానాల్లో మూడు పార్టీల కూటమి 12స్థానాల్లో అభ్యర్థులను ఇంతకుముందే ప్రకటించింది.ఏలూరు జిల్లా పరిధిలో పోలవరం ఎస్టి, కైకలూరు స్థానం మినహా అన్ని పూర్తి చేసింది. ఈ రెండు అసెంబ్లీ నియోజకవర్గాల్లో సర్వే పేరుతో అభ్యర్థులను ఇంకా ప్రకటించలేదు. అయితే కైకలూరు దాదాపుగా బిజెపికి ఖరారు చేసే అవకాశాలు ఉన్నాయి. అక్కడ నుండి మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్ పోటీకి సిద్ధంగా ఉన్నారు. పోలవరంలో జనసేన అభ్యర్థి చిర్రి బాలరాజు రంగంలోఉన్నారు.ఈపరిస్థితులలోఈ2అసెంబ్లీ స్థానాల్లో,2 పార్లమెంటరీ స్థానాల్లో అభ్యర్థులను చంద్రబాబు,పవన్ కళ్యాణ్,దగ్గుబాటి పురంధేశ్వరి చర్చించుకొని ప్రకటించాల్సి ఉంది.ఈ నియోజకవర్గాల్లో అభ్యర్థుల కోసం స్థానిక నాయకులు వెయ్యి కళ్ళతో ఎదురు చూస్తున్నారు.

ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యానికి తావులేదు

- ఎన్నికల ప్రవర్తనా నియమావళి కఠినతరం చేయాలి
- ఎం.సి.సి.బృందాలు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలి

ఏలూరు,మేజర్‌న్యూస్ : సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ విడుదలైనందున ఎన్నికల ప్రవర్తన నియమావళిని కఠినతరం చేయాలని సంబంధిత అధికారులను జిల్లాకలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ ఆదేశించారు.ఆదివారం స్థానిక కలెక్టరేట్లో ఎన్నికలప్రవర్తన నియమావళిఅమలుఎన్నికల నివేదిక ల సమర్పణ సి.విజిల్, సువిదయాప్,కంట్రోల్ రూం నిర్వహణ తదితర అంశాలపై ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు, ఎన్నికల సిబ్బందితో జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి తో కలిసి జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ సమీక్ష చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసన్న

వెంకటేష్‌మాట్లాడుతూ జిల్లాలో ప్రజాస్వామ్య బద్దంగా ఎన్నికల ప్రక్రియ నిర్వహణలోభాగంగాఎన్నికలప్రవర్తననియమావళిఅమలుపై సంబంధిత అధికారులు,పర్యవేక్షక బృందాలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు దిశా,నిర్దేశంచేశారు.మోడల్‌ప్రవర్తన నియమా వళి,వ్యయ ఉల్లంఘలను ఇతర ఏమైనా ఉల్లంఘాలను నివేదించడానికి నిర్దేశించిన సివిజిల్ యాప్ ద్వారా అందిన ఫిర్యాదుపై ఫిర్యాదు అందిన 100 నిమిషములలో స్పందించాలనితెలిపారు.

సమావేశంలో జాయింట్ కలెక్టర్‌బి.లావణ్యవేణి,అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ టి.శ్రీపూజ,డిఆర్ఓ డి.పుష్పామణి, ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు ఎన్.ఎస్.కె. ఖాజావలీ,యం.ముక్కంటి, కె.అద్దయ్య, వై.భవానిశంకరీ,కె.భాస్కర్, జిల్లాపంచాయతీ అధికారి టి.శ్రీనివాస్ విశ్వనాథ్,నగర పాలక సంస్థ కమిషనర్ ఎస్.వెంకటకృష్ణ, కలెక్టరేట్ ఏవో కె.కాశీ విశ్వేశ్వరరావు పాల్గొన్నారు.

త్వరలో మళ్లీ వైసీపీ ప్రభుత్వం : ఎమ్మెల్యే డిఎన్ఆర్

కైకలూరు,మేజర్‌న్యూస్ : త్వరలో జరగునున్న ఎన్నికల్లో మా పార్టీనే ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని శాసన సభ్యులు దూలం నాగేశ్వరరావు(డిఆన్ఆర్) అన్నారు. కైకలూరు పరిధిలోని 1,2వ వార్డ్ లలో 15వ రోజుగా జరిగిన గుడ్ మార్నింగ్ కార్యక్రమంలో నాయకులతో కలసి పాల్గొని ప్రజలకు శుభోదయం పలుకుతూ క్షేత్ర స్థాయిలో ప్రజా సమస్యలను తెలుసుకుంటూ ఎటువంటి అవినీతికి తావు లేకుండా ప్రజాపాలన చేస్తున్న జగన్ నీమరోక సారి ఆశీర్వదించాలంటూ ప్రజలకు అభివాదం తెలిపారు. ప్రజలు ఎమ్మెల్యే డిఆన్ఆర్‌కి స్వాగతం పలుకుతూ దుశ్శాలువాలు కప్పిచేసిన సేవలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దూలం నాగేశ్వరావు మాట్లాడుతూ ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమం ఎంపీపీ అడవి వెంకట కృష్ణ మోహన్,ఎంపీటీసీ బోడిచర్ల స్వాతి, మాజీ ఏఎంసీ చైర్మన్ దండే పుష్పలత,మాజీ మాజీ ఏఎంసీ చైర్మన్ జంపన కొండరాజు, మాజీ ఎంపీపీ ముంగర గోపాలకృష్ణ,కనక లింగేశ్వర దేవస్థాన చైర్మన్ బూరుబోయిన మోహనరావు, పెంచికలమర్రు సర్పంచ్ జయమంగళ కాసులు,దండే రవిప్రకాష్,ఉండ్రమట్ల ఏసు, నిమ్మల సాయి,బందా నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

కఠినంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి
-జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

భీమవరం,మేజర్‌న్యూస్ : జిల్లాలో మోడల్ కోడ్ ఆఫ్ కాండెక్ట్ (ఎంసిసి) అమలు కఠినంగా చేయాలని జిల్లా ఎన్నికలఅధికారి,జిల్లా కలెక్టర్‌సుమిత్ కుమార్ ఆదేశించారు.ఆదివారం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ జిల్లా వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పటిష్టంగా అమలుపరిచే అంశానికి సంబంధించి జిల్లాలో అన్ని నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులతో,అన్ని మండలాల తహశీల్దార్లు, యంపిడివోలు, మున్సిపల్ కమీషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలన్నారు. ఎంసిసి అమలవుతున్న నేపథ్యంలో జిల్లాలో ఎంసిసి, ఎఫ్ఎస్టి, టీమ్ లు యాక్టివేట్ కావాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా రెవిన్యూ అధికారి జె.ఉదయ భాస్కర రావు, పాలకొల్లు నియోజవర్గ ఆర్ వో బి.శివ నారాయణ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్. వెంకటేశ్వర రావు, ఎలక్షన్స్ సూపర్డెంటు సి.హెచ్. దుర్గాప్రసాదు, తదితరులు పాల్గొన్నారు.

వైసిపి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులుగా గూగుల్ మండ

నర్సాపురంరూరల్,మేజర్ న్యూస్: మండల వైయస్సార్ పార్టీ యస్ సి సెల్ అధ్యక్షులుగా లక్ష్మణేశ్వరానికి చెందిన డాక్టర్ గోగులమండ సుగుణ రావు నియమితులయ్యారు. పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులుగా సిర్ర విల్సన్ , మొగల్తూరు మండలం ఎస్సీ సెల్ అధ్యక్షులుగా కోడెల వెంకటరావుని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాద్ రాజు నియమించారు. ఆదివారం స్థానిక వైసీపీ కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డాక్టర్ సుగుణ రావు మాట్లాడుతూపార్టీఅభివృద్ధి కోసంకృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

గారపాటి చౌదరి ఆధ్వర్యంలో ప్రధాని సభకు
కార్లలో ర్యాలీగా తరలివెళ్ళిన బిజెపి శ్రేణులు

ఏలూరు,మేజర్‌న్యూస్:టిడిపి,బిజెపి,జనసేన పార్టీల ఆధ్వర్యంలో ఉమ్మడి గా చిలకలూరిపేటలో నిర్వహిస్తున్న ప్రజాగళం బహిరంగ సభలో ప్రధాని నరేంద్ర మోడీ పాల్గొంటున్న నేపథ్యంలో ఏలూరు జిల్లా నుండి బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి ఆధ్వర్యంలో 200 మంది బిజెపి,కార్యకర్తలు నాయకులు బయలుదేరి వెళ్లారు. మూడు పార్టీల పొత్తు కుదిరిన తర్వాత తొలి భారీ బహిరంగ సభ కావటంతో ఆదివారం ఏలూరు శ్రీరామ్ నగర్ లోని గారపాటి చౌదరి కార్యాలయం నుండి మోడీనాయకత్వంవర్ధిల్లాలి భారత్ మాతాకు జై అనే నినాదాలు చేస్తూ 50కు పైగా కార్లలో ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా గారపాటి చౌదరి మాట్లాడుతూ త్వరలో జరగబోతున్నఎన్నికల్లోప్రజల సంపూర్ణ మద్దతుతో కేంద్రంతో పాటు రాష్ట్రంలో కూడా ఎన్డీఏ ప్రభుత్వం భారీ మెజార్టీతో అధికారం చేపట్ట బోతోంది అని అన్నారు. చిలకలూరిపేట బహిరంగ సభకు తరలి వెళ్లిన వారిలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోడూరి లక్ష్మీనారాయణ, ఏలూరు, దెందులూరు చింతలపూడి నియోజకవర్గాల కన్వీనర్లు గాది రాంబాబు, గుమ్మడిచైతన్య,ఏసుబాబుతోపాటు జిల్లా ప్రధాన కార్యదర్శు లు నడపనదాన భాస్కర్, సత్యనారాయణ, పాటేల్ తదితరులు ఉన్నారు.

ప్రధాని మోడీకి గన్నవరంలో స్వాగతం పలికిన గారపాటి చౌదరి

చిలకలూరిపేట ప్రజాగళం సభలో పాల్గొనేందుకు ఢిల్లీ నుండి ప్రత్యేక విమానంలో గన్నవరం విమానాశ్రయానికి వచ్చిన ప్రధాని నరేంద్ర మోడీని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి కలిసి స్వాగతం పలికారు. ప్రధాని మోడీకి గన్నవరంలో మొదట గారపాటి చౌదరి స్వాగతం పలకగా మరో 15 మంది బిజెపి, జనసేన, టిడిపి నాయకులు ఈ బృందంలో ఉన్నారు.

లోక్ అదాలత్‌లో 1760 కేసుల పరిష్కారం
-జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.పురుషోత్తం కుమార్ వెల్లడి

ఏలూరు,మేజర్‌న్యూస్ : జాతీయ న్యాయ సేవాధికార సంస్థ న్యూఢిల్లీ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ అమరావతి ఆదేశానుసారంగా ఉమ్మడిపశ్చిమగోదావరి జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఏలూరు వారి ఆధ్వర్యంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా వ్యాప్తంగా ఈనెల 16వ తేదీన నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ కు జిల్లా వ్యాప్తంగా 32 బెంచీలు ఏర్పాటు చేయడం జరిగినది. వీటిలో ఏలూరు లో 8 బెంచీలు, భీమవరం4, కొవ్వూరు 4 నరసాపురం3,తణుకు 4 తాడేపల్లిగూడెం4,పాలకొల్లు1, నిడదవోలు1, జంగారెడ్డిగూ డెం1,చింతలపూడి 1,భీమడోలు 1 కోర్టుల చొప్పున బెంచిలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.పురుషోత్తం కుమార్ ఆదివారం తెలియజేశారు. జాతీయ లోక్ అదాలత్ నందు జిల్లావ్యాప్తంగా 1971 కేసులను రాజీ చేయడం జరిగిందని తెలిపారు. వీటితో పాటుగా జిల్లా వ్యాప్తంగా 2356 పెట్టి కేసులను కూడా రాజీ చేయడం జరిగింది. జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్-కం-జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.పురుషోత్తమ కుమార్,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రెటరీ-కం- సీనియర్ సివిల్ జడ్జి కె.రత్న ప్రసాద్ కృతజ్ఞతలు తెలియజేశారు.

ఎన్నికల నిర్వహణకు పూర్తి సంసిద్ధం
- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

భీమవరం,మేజర్‌న్యూస్ : జిల్లాలో ప్రజాస్వామ్యబద్దంగా ఎన్నికల ప్రక్రియను నిర్వహించడానికి జిల్లా యంత్రాంగం పూర్తిగా సంసిద్ధంగా ఉన్నదని, ఈ ఎన్నికలలో అర్హత ఉన్న ప్రతి ఓటరును భాగస్వామిని చేయడానికి అన్ని సదుపాయాలను కల్పించడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. ఎన్నికల కమీషన్ సాధారణ ఎన్నికలు – 2024 షెడ్యూలు విడుదల చేసిన నేపథ్యంలో ఆదివారం కలెక్టరేట్‌లోని వశిష్ట కాన్ఫరెన్స్ హాల్ నందు ఎన్నికల సన్నద్ధత,నిర్వహణకు సంబంధించి జిల్లాలో చేపడుతున్న కార్యాచరణ వివరాలను విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఏప్రిల్18 నామినేషన్ల స్వీకరణ ప్రారంభమై 25వ తేదీతో ముగుస్తుందన్నారు. ఏప్రిల్ 26వ తేదీన నామినేషన్ను పరిశీలిస్తారని తెలిపారు. 29వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ ఉంటుందన్నారు. మే 13 ఎన్నికలు జరుగుతాయని,జులై 4వ తేదీన ఎన్నికల లెక్కింపు జరుగుతుందన్నారు.పశ్చిమగోదావరి జిల్లాలో 7 అసెంబ్లీ,1పార్లమెంటరీ నియోజకవర్గం ఉన్నాయన్నారు. జిల్లాలో మొత్తం ఓటర్ల సంఖ్య 14,61,337ఉండగా వీరిలో పురుషులు7,16,955,స్త్రీలు 7,44,308, థర్డ్ జెండర్ 74 ఓటర్లు ఉన్నారన్నారు. జిల్లాలో 1,463 పోలింగ్ స్టేషన్‌లుఏర్పాటుచేశామనిపట్టణ ప్రాంతంలో 374 గ్రామీణ ప్రాంతాల్లో 1,089 ఉన్నాయని తెలుసా.ప్రిసైడింగ్‌అధికారులు,అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు, ఇతర సిబ్బంది మొత్తం 9,681 ఎన్నికల విధులలో పాల్గొంటారన్నారు. ఎన్నికల ప్రక్రియకు సంబంధించి ఎలాంటి విధులను సచివాలయ పరిధిలోని వాలంటీర్లను అప్పజెప్పడం లేదని, ఎక్కడైనా ఎన్నికల విధులకు పరోక్షంగా వలంటీర్లు సహకరిస్తున్నారనే విషయం తమ దృష్టికి వస్తే శాఖా పరమైన చర్యలు ఖచ్చితంగా తీసుకుంటామని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.

నవరసపురంలో వైసిపి నుండి జనసేనలోకి

నర్సాపురం రూరల్, మేజర్‌న్యూస్ :వైసీపీ ప్రభుత్వ తీరుపై విరక్తి చెంది, జనసేన పార్టీ సిద్ధాంతాలు నచ్చి మండలంలో ని కొత్త నవరసపురం గ్రామానికి చెందినఈదా జయరాజు,ఈదా బెన్సన్, ఈదా రామోజీరావు, పోతుల ప్రసాద్ బాబు, ఈదా కళ్యాణ్ బాబు, జవదాల మోహన్, ఈదా మోహన్ రావు, జిల్లెళ్ళ చిట్టిబాబు, జిల్లెళ్ళ చినబాబు, ఈదా ప్రసాద్(పుల్లయ్య), నల్లి కమలాకర్, నల్లి వెంకటేష్, జిల్లెళ్ళ సామెల్ రాజు, దీపాటి సుమంత్, ఈదా విజయానంద్, ఈదా సునీల్, పోతుల కుషల్, ముదుండి శ్రీకర్, ఈదా సురేష్, ఈదా విక్కి, ఈదా అజయ్ బాబు, ఈదా దిలీప్, ఈదా రంజిత్, పోతుల నిఖిల్, ఈదా జాయల్ ప్రిన్స్, మేడిది ప్రదీప్, ఈదా సుదర్శన్, ఈదా సన్ని, చిందాడి సందీప్, జవదాల విజయ్ శేఖర్, ముదుండి శ్రీశాంత్, కత్తిమండ ప్రవీణ్, బోడిగడ్డ అశోక్, ఈదా యోహాన్, ఈదా జోన్స్, ఈదా జయకుమార్, నల్లి సుజిత్, దాదాపుగా 100 మంది నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి బొమ్మిడి నాయకర్ సమక్షంలో వైసీపీ నుంచి జనసేన పార్టీలో చేరారు. ఆదివారం జరిగిన కార్యక్రమంలో వారందరికీ నాయకర్ జనసేన కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా అందరినీ పార్టీ బలోపేతానికి కృషిచెయ్యాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్ధనపు ప్రసాద్, వలవలనాని, ఆకన చంద్రశేఖర్,బండెలరవీంద్ర,వట్టిప్రోలుసతీష్,నిప్పులేటి తారకరామా రావు, అడ్డాల సత్యనారాయణ, అందే దొరబాబు, తోట శ్రీధర్, పసుపులేటి అభి,కుసుమకిరణ్,కొల్లాబత్తుల వెంకటేశ్వరరావు, మీసారపు హనీ మార్క్, కప్పల నిఖిల్,రాజు,ధర్మారావు,నాయుడు,శ్రీను, రామకృష్ణ నియోజకవర్గజనసేన,టీడీపీ,బీజేపీనాయకులు,కార్యకర్తలు, జనసైనికు లు, వీర మహిళలు పాల్గొన్నారు.

నేడు స్పందన రద్దు

భీమవరం,మేజర్‌న్యూస్ : సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా ప్రతి సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమం రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.సార్వత్రిక ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్న దృష్ట్యా జిల్లా కలెక్టరేట్, డివిజన్, మండల కార్యాలయాల్లో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న స్పందన కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు.ఎన్నికల ప్రవర్తనా నియమావళి శనివారం నుండి అమలులోకి వచ్చిందని, తదుపరి ఉత్తర్వుల వచ్చేవరకు స్పందన కార్యక్రమం జరగదన్నారు. తదుపరి ఎప్పుడు నిర్వహించేది ముందుగా పత్రికా ప్రకటన ద్వారా తెలియజేయడం జరుగుతుందని జిల్లా ప్రజలు గమనించాలని జిల్లా కలెక్టరు సమిత్ కుమార్ ఆ ప్రకటనలో తెలిపారు.

గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షకు 52.5 శాతం హాజరు

తాడేపల్లిగూడెం ,మేజర్‌న్యూస్: తాడేపల్లిగూడెం శ్రీ వాసవి ఇంజనీరింగ్ కళాశాల కేంద్రంలో నిర్వహించిన గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్ష ఆదివారం ప్రశాం తంగా ముగిసింది. పరీక్షకు మొత్తంగా 52.5 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు అయినట్లు కళాశాల ప్రిన్సిపాల్, పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ డాక్టర్ రత్నాకర్ రావు తెలిపారు. ఉదయం పూట జరిగిన పరీక్షకు 739 మంది హాజరు కావాల్సిందిగా 662 మంది మరియు సాయంత్రం జరిగిన పరీక్షకు 1401 మంది పరీక్ష వ్రాయాల్సి వుండగా 733 మంది అభ్యర్థులు హాజరు అయినట్లు తెలిపారు. అదనపు సూపరింటెండెంట్లు గోపాలకృష్ణ, సుబ్రహ్మణ్యం తదితరులు పరీక్షా నిర్వహణ సజావుగా జరగడంలో సహకరించారు. తాడేపల్లిగూడెం రూరల్ సిఐ మరియు ఎస్ఐ లు స్వయంగా పాల్గొని పటిష్ట బందోబస్తు నిర్వహించి ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా చూసి పరీక్ష ప్రశాంతంగా జరిగేలా చూసారు.

సూర్య
www.suryaa.com
పశ్చిమ గోదావరి
సోమవారం
18 మార్చి 2024

సమన్వయంతో కృషి చేసి రాజ్యలక్ష్మిని గెలిపించుకుందాం

బుట్టాయిగూడెం,మేజర్‌న్యూస్ : వైస్సార్ కాంగ్రెస్ పార్టీ పోలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి గా తెల్లం రాజ్యలక్ష్మిని వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రకటించిన సందర్భంగా ఆదివారం దుద్దుకూరు గ్రామం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పోలవరం నియోజకవర్గంలో 7 మండలాల నాయకులు తెల్లం రాజ్యలక్ష్మిని, శాసన సభ్యులు తెల్లం బాలరాజుని మర్యాదపూర్వంగా కలిశారు. అందరం సమనవ్యంగా ఏర్పడి సమిష్టిగా పనిచేసి వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో పోలవరం నియోజకవర్గం లో వైస్సార్సీపీ జెండా ఎగరవేసి,అత్యధిక భారీ ఓట్ల మెజార్టీ తో గెలిపిస్తామని రాజ్యలక్ష్మి హామి ఇచ్చారు, ఈ కార్యక్రమంలో బుట్టాయిగూడె మండల కన్వీనర్ అల్లూరి రత్నాజీ, మార్కెట్ కమిటీ అధ్యక్షులు ఆరేటి సత్యనారాయణ, పోలవరం ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి, టి నర్సాపురం మండల కన్వీనర్ శ్రీను రాజు, పోలవరం నియోజకవర్గం భూత్ ఇంచార్జ్ వాసురెడ్డి మధు,బుట్టాయిగూడె మండలం బీసీ సెల్ అధ్యక్షులు యాండ్రా రవి,నాయకులు ,కార్యకర్తలు,అభిమానులు, తదితరులు, పాల్గొన్నారు.

వైసిపి విజయానికి కృషి

పాలకొల్లు,మేజర్ న్యూస్: స్థానిక 21వార్డ్ ఇంచార్జ్ మానుకొండ శ్రీను బాబు ఆధ్వర్యంలో సుమారు 200 మంది సభ్యులతో గుడాల గోపిని కలిసి ఘనంగా సత్కరించిన అంబేద్కర్ సేన సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు,2024 ఎన్నికలలో పాలకొల్లు వైసీపీ పార్టీని గెలిపించడమే ధ్యేయంగా పనిచేస్తామని అన్నారు, బడుగు బలహీన వర్గాలు వైసిపి పార్టీ వెంటే ఉన్నారని, అత్యధిక మెజార్టీతో గుడాల గోపిని గెలిపిస్తామని హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా మండల గ్రామ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

కట్టుదిట్టంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి

అధికారులకు దిశా, నిర్ధేశం చేసిన జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్

ఏలూరు,మేజర్‌న్యూస్: ఎన్నికల ప్రకటన వెలువడిన నేపద్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఖచ్చితంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్నవెంకటేష్‌సంబంధితఅధికారులను ఆదేశించారు .శనివారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరం లో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుపై వివిధ శాఖల అధికారుల తోసమీక్షిస్తూ క్షేత్రస్థాయి అధికారులతో జాయింట్‌కలెక్టర్ బి. లావణ్యవేణి తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ దిశా, నిర్ధేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ఏమైనా ప్రభుత్వ పధకాలకు సంబంధించి రాజకీయ పక్షాల ప్రతినిధుల ఫొటోలు ముద్రించియున్న పోస్టర్లను, ఫొటోలను వాల్ రైటింగ్ లను తదితరాలను తొలగించినట్లు రేపటి సాయంత్రంకల్లా తహశీల్దార్లు, ఎంపిడివోలు ధృవీకరణ పత్రం సమర్పించాలని ఆదేశించారు. రానున్న 24 గంటల్లో ప్రభుత్వ ఆస్తులపై వాల్‌రైటింగ్‌లు,పోస్టర్లు,పేపర్లు,కటౌట్లు, హోర్డింగ్ లు, బ్యానర్లు, జెండాలు మొదలైనవన్నీ తొలగించాలని ఆదేశించారు. వాల్ రైటింగ్‌లు / పోస్టర్లు / పేపర్లు / కటౌట్లు / హోర్డింగ్‌లు / బ్యానర్లు / జెండాలు మొదలైన అన్ని అనధికారిక రాజకీయ ప్రకటనలు పబ్లిక్ ఆస్తుల వద్ద మరియు బస్టాండ్, రైల్వే స్టేషన్, రైల్వే వంతెనలు, రోడ్‌వేలు, ప్రభుత్వ బస్సులు, విద్యుత్ ఎన్నికలు, మునిసిపల్ సమావేశాలు,ఖాళీలు మొదలైనవి ఎన్నికలప్రకటననుండి 48 గంటల లోపు తొలగింపబడాలన్నారు.ప్రభుత్వ ఖజానా ఖర్చుతో ప్రభుత్వం సాధించిన విజయాలను చూపే ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియాలో అన్ని ప్రకటనలు ఎన్నికల ప్రకటన తర్వాత వెంటనే నిలిపివేయబడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న రాజకీయ నాయకులు, మంత్రులు, 'రాజకీయ పార్టీలకు సంబంధించిన అన్ని సూచనలు రాజకీయ కార్యకర్తల ఫోటోలు ఎన్నికల ప్రకటన వెలువడిన వెంటనే అన్ని రాష్ట్ర శాఖల అధికారిక వెబ్‌సైట్‌ల నుండి వెంటనే తొలగించబడాలన్నారు. ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి, మంత్రులు,ఇతర రాజకీయ కార్యకర్తలతో సహా ప్రభుత్వ భవనాలపై రాజకీయ కార్యకర్తల ఛాయాచిత్రాలు మరియు చిత్రాలు తొలగించాలన్నారు. లబ్ధిదారులకు పంపిణీ చేయబడిన లబ్ధిదారుల కార్డులు, మోడల్ ప్రవర్తనా నియమావళి అమలు సమయంలో ఏర్పాటు చేయబడిన నిర్మాణ స్థల ఫలకాలు మొదలైన వాటిలో ముఖ్యమంత్రులు, మంత్రులు మరియు ఇతర రాజకీయ కార్యకర్తల ఫోటోలు, సందేశాలు ఉండకూడదన్నారు. మోడల్ ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చిన తర్వాత రూపొందించబడే విద్యుత్ బిల్లులు, నీటి బిల్లులు, బోర్డింగ్ పాస్‌లు, టీకా సర్టిఫికెట్లు మొదలైన వాటిలో రాజకీయ కార్యకర్తలు/పార్టీల ఫోటోలు లేదా సందేశాలు/చిహ్నాలు ఉండకూడదని స్పష్టం చేశారు. ఏదైనా సజీవ రాజకీయ కార్యకర్త లేదా పార్టీ సాధించిన విజయాలను ప్రదర్శించడానికి మరియు అతని పేరు లేదా ఫోటో లేదా పార్టీ చిహ్నాన్ని కలిగి ఉన్న అన్ని హోర్డింగ్‌లు, ప్రభుత్వ ఖజానా ఖర్చుతో కూడిన ప్రకటనలు వెంటనే తీసివేయాలన్నారు. ఎన్నికల పర్యటనలలో మంత్రులకు ప్రభుత్వ అతిథి గృహాలలో వసతి కల్పించరాదన్నారు. ఎంపి ల్యాడ్స్, శాసన సభ్యుల నిధులు లేదా ఇతర ప్రభుత్వ పథకాల కింద నిధులు సమకూర్చిన నీటి ట్యాంకులు, అంబులెన్స్‌లు మొదలైన మొబైల్ వస్తువులపై పార్లమెంట్ సభ్యులు, శాసన సభ్యుల ఫొటోలు ఉంటే వాటిని మూసిఉంచాలన్నారు.ప్రభుత్వోద్యోగిప్రవర్తన నిష్పక్ష పాతంగా ఉండాలి మరియు వారు ఏదైనాపార్టీకిలేదాఅభ్యర్థి త్వానికి అనుకూలంగావ్యవహరించేందుకు ఎంతమాత్రం వీలులేదన్నారు. వారు ఎలాంటి ఎన్నికల ప్రచారంలో పాల్గొనకూడదని, వారురాజకీయ పార్టీ నిర్వహించే ఏదైనా కార్యక్రమంలో పాల్గొనడం,రాజకీయ ఉద్యమంలో పాల్గొనడం,ఏదైనా రాజకీయపార్టీనుండిఏదైనా ప్రయోజనం/ బహుమతి పొందడంలేదా ఎన్నికలసమయంలోఅనవసరమైనప్రభావాన్ని చూపడా నికి ప్రయత్నించడం వంటి ఏదైనా సంఘటన ప్రవర్తనా నియమాలకు విరుద్ధమని పేర్కొన్నారు. ఇటువంటి చర్యలకు పాల్పడితే వారిపై క్రమశిక్షణా చర్యలు తీసుకోబడతాయన్నారు. అదే విధంగా ఐపిసి 171 కింద సెక్షన్లు, సెక్షన్లు 123, 129, 134 మరియు 134ఏ ఆర్‌పిచట్టం, 1951 ఉల్లంఘిస్తే, అటువంటి ప్రభుత్వ ఉద్యోగిపై చట్టపరమైన చర్యలుతీసుకోబడతాయనిఆయనహెచ్చరించారు. సమావేశంలో ఐటిడిఏ పిఓ ఎం. సూర్యతేజ, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ టి. శ్రీపూజ, డిఆర్ఓ.పుష్పమణి, పాల్గొన్నారు. వివిధ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులైన ఎన్ఎస్ కె.ఖాజావలి,కె.అద్దయ్య,వై. భవానీశంకరి, ఎం. ముక్కంటి, ఎంసిసినోడల్ అధికారి జెడ్పిసిఇఓ కె.ఎస్.ఎస్. సుబ్బారావు, ఎన్నికల నిర్వహణ వివిధ విబాగాల నోడల్ అధికారులు పాల్గొన్నారు.

పిఎం నరేంద్ర మోడీ సభకు తరలి వెళ్లిన నాయకులు

తాడేపల్లిగూడెం/చిలకలూరిపేట, మేజర్ న్యూస్బీ టిడిపి – జనసేను బిజెపి ఉమ్మడి ప్రచార సభకు చిలకలూరిపేట వచ్చిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ఘనస్వాగతం పలికేందుకు తరలి వెళ్లిన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్. తాడేపల్లిగూడెం నుంచి చిలకలూరిపేటలో జరిగే ఉమ్మడి సభకు మూడు పార్టీల నుంచి కార్యకర్తలు, నాయకులు భారీగా వెళ్లి విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు, మన రాష్ట్రానికికి విచేస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మూడు పార్టీల తరుపు నుంచి ఘనస్వాగతం పలికామని తెలిపారు.ఈ ప్రచార సభలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఒక వేదికపై నుంచి ప్రజలను ఉద్దేశించి మాట్లాడిన తీరు ఈ రాష్ట్ర అభివృద్ధికి ఎంతగానో ఉపకరిస్తుందని బొలిశెట్టి అన్నారు. తాడేపల్లిగూడెం నుంచి మూడు పార్టీల నుంచి కార్యకర్తలతో భారీగా తరలి వెళ్లినట్లు బొలిశెట్టి శ్రీనివాస్ తెలిపారు. సభ నుండి నర్సాపురం పార్లమెంటు సభ్యులుకనుమూరిరఘురామ కృష్ణంరాజు, ప్రముఖనాయకులను కలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో జనసేన, టిడిపి, బిజెపి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పదో తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

పెదవేగి, మేజర్‌న్యూస్ : పదో తరగతి పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని పెదవేగి ఎం. ఈవో సీహెచ్.బుధవాస్ తెలిపారు. పెదవేగి మండలంలో ప్రభుత్వ, ప్రైవేట్ స్కూల్స్ మొత్తం 20 ఉన్నాయి. వాటిలో చదువుకునే విద్యార్థుల సంఖ్య 1045. పదో తరగతి పరీక్షా కేంద్రాలు పెదవేగి, ముండూరు, కూచింపూడి, విజయరాయి, కొప్పాక జడ్పీ హైస్కూల్స్తో పాటు పెదవేగిలో ఎస్ఎంసీ హైస్కూల్లో పరీక్షా కేంద్రం ఏర్పాటు చేశామని పెదవేగి ఎంఈవో సీహెచ్.బుధవాస్ తెలిపారు. రెగ్యులర్ విద్యార్థులతోపాటు ప్రైవేట్ విద్యార్థులతో కలసి మొత్తం 1240మంది విద్యార్థులు పరీక్షలు రాయడానికి అనువుగా అన్ని ఏర్పాట్లు చేశామని ఆయన చె ప్పారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని ఆయన సూచించారు. పరీక్షా కేంద్రాల దగ్గర విద్యార్థుల సౌకర్యార్థం తాగునీటితోపాటు ప్రదమ చికిత్సా కేంద్రం ఏర్పాటు చేశామని ఎంఈవో వివరించారు.

చిలకలూరిపేట సభకు వెళ్ళిన దేశం శ్రేణులు

నర్సాపురం, మేజర్ న్యూస్ : గుంటూరు జిల్లా చిలకలూరిపేటలో తెలుగుదేశం జనసేన, బిజెపి పార్టీలు నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభకు నర్సాపురం నుండి తరలి వెళ్లారు. తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయం దగ్గర నుండి బయలుదేరి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ర్యాలీగా బయలుదేరి వెళ్లారు.

మున్సిపల్ నేత అర్జీ ప్రసాద్ కు నివాళులు

ఏలూరు,మేజర్‌న్యూస్ : ఏలూరు కార్పొరేషన్‌లో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో మున్సిపల్ వర్కర్స్ సమస్యలపై అనేక పోరాటాలు చేసి ఎన్నో విజయాలు సాధించిన నాయకుడు అర్జీ ప్రసాద్ పోరాటాల స్ఫూర్తితో మున్సిపల్ వర్కర్స్ యూనియన్,ఏఐటీయూసీ నిర్మాణానికి అభివృద్ధికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని వక్తలు పిలుపునిచ్చారు. స్థానిక ఏఐటీయుసి జిల్లా కార్యాలయం స్ఫూర్తి భవనంలో ఆదివారం సాయంత్రం ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మాజీ నాయకులు ఏఐటీయూసీ నాయకులు అర్జీ ప్రసాద్ సంతాప సభ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి భజంత్రీ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. అర్జీ ప్రసాద్ చిత్రపటానికి ఏఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షులు కే కృష్ణమాచార్యులు పూలమాలవేసి నివాళు లర్పించారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస డాంగే,జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వర రావు ఏఐటియుసి జిల్లా కోశాధికారి పుప్పాల కన్నబాబు ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు పుచ్చ శంకర్,దొడ్డిగర్ల నాగబాబు,ఏఐటియుసి నాయకులు కడుపు కన్నయ్య గేదెల నాగేశ్వరరావు,ఎర్ర వెంకటేశ్వర్లు బేత శంకర్,ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు వి.శ్యామల తదితరులు చిత్రపటం వద్ద పుష్పాలనుంచి నివాళు లర్పించారు.

మహిళలను మోసగించిన జగన్

-నిమ్మల సూర్యకుమారి ఇంటింటి ప్రచారం

పాలకొల్లు,మేజర్ న్యూస్: జగన్ అధికారంలోకి వస్తే టిడ్కో గృహాలను ఉచితంగా ఇస్తానని పాలకొల్లు ఎన్నికల ప్రచార సభలో చెప్పిన మాట తప్పి నిరుపేదలు, మహిళలను మోసగించాడని నిమ్మల సూర్య కుమారి అన్నారు. మన పాలకొల్లు మన రామానాయుడు ఇంటింటి ప్రచారంలో భాగంగా ఆదివారం పాలకొల్లు పట్టణ 29,30 వార్డుల్లో ఆమె టిడిపి, జనసేన శ్రేణులతో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. జరగబోయే ఎన్నికల్లో టిడిపి జనసేన బిజెపి కూటమి ఉమ్మడి అభ్యర్థి ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు గెలిపించాలని అభ్యర్థించారు. నియోజకవర్గ అభివృద్ధితోపాటు ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేసే రామానాయుడును గెలిపించుకుంటేనే మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి బోనం నర్సయ్య (చినబాబు),29 వార్డ్ అధ్యక్షులు మజ్జి రవి శంకర్,కార్యదర్శి నెలకుర్తి జనార్ధన్,గుబ్బల వెంకట రమణ, ధనాని సూర్య ప్రకాష్,పట్టణ టిడిపి అధ్యక్షులు,రాష్ట్ర టిడిపి కార్యదర్శి పెచ్చెట్టి బాబు తదితరులు పాల్గొన్నారు.

10 పరీక్షల హాల్ టికెట్ ఉంటే ఉచిత ప్రయాణం

తాడేపల్లిగూడెం, మేజర్‌న్యూస్: 10వ తరగతి పరీక్షలు 18.03.24 తేదీ సోమవారం నుండి ప్రారంభం అవుతున్న నేపథ్యంలో పరీక్షకు హాజరవుతున్న విద్యార్థులందరికీ వారి హాల్ టికెట్ ఆధారంగా పల్లె వెలుగు బస్సులలో నివాస ప్రాంతం నుండి పరీక్ష కేంద్రాలకు ఉచితంగా అనుమతించబడును. ఏవిధమైన బస్‌పాస్ అవసరం లేదు. ఈ సందర్భంగా విద్యార్థులు సమయపాలన పాటించడం క్రమశిక్షణతో బస్‌సౌకర్యం వినియోగించుకుని విద్యార్థులు పరీక్షకు హాజరై విజయం సాధించాలని తాడేపల్లిగూడెం డిపో మేనేజర్ సత్యనారాయణమూర్తి విజ్ఞప్తి చేశారు.

బిజెపి తీసుకొచ్చిన సిఎఎను అంతా వ్యతిరేకించాలి

ఏలూరు,మేజర్‌న్యూస్ : మత ప్రాతిపదికన బిజెపి తీసుకొచ్చిన సిఎఎ ను అంతా వ్యతిరేకించాలని సీపీఎం రౌండ్ టేబుల్ సమావేశం లో వక్తలు పిలుపునిచ్చారు. ఆదివారం ఉదయం స్థానిక అంజూమాన్ ఫంక్షన్ హాలు నందు సిపిఎం ఏలూరు కార్యదర్శి పి కిషోర్ అధ్యక్షత న సిపిఎం ఆధ్వర్యంలో బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన సిఎఎ కి వ్యతిరేంగా రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రవి, సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కె రాజనాల రామ్మోహన్ రావు, ఆమ్ ఆద్మీ పార్టీ అధ్యక్షులు సిఎఎ మస్తాన్, జమాతే ఇస్లామిక్ సంస్థ అధ్యక్షులు ఇస్మాయిల్ షరీఫ్ బీఎస్పీ ఏలూరు అధ్యక్షులు రత్నబాబు లు మాట్లాడుతూ బిజెపి, ఆర్ఎస్ఎస్ లు దేశ ప్రజలను మత ప్రాతిపదికన విడగోట్టాలని చూస్తున్నాయి అని విమర్శించారు. సీఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి.సోమయ్య, కేవిపిఏస్ నాయకులు ఎం ఇస్సాక్, చేతివృత్తులు జిల్లా కన్వీనర్ పి ఆది షేషు, ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి కె లెనిన్, అవాజ్ నాయకులు షేక్ కరిముల్ల, లౌకిక రాజ్యాంగ పరిరక్షణ నాయకులు కె రామాంజనేయులు, తదితరులు మాట్లాడారు.

ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు చేయాలి

- విసి నిర్వహించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మీనా

ఏలూరు,మేజర్‌న్యూస్ : రాష్ట్రప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం నుండి ఆదివారం ఎన్నికల సంసిద్ధత,తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్,రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఏలూరు కలెక్టరేట్ లోని వీసీ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్, జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి ,అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ టి.శ్రీపూజ,డిఆర్ఓ డి. పుష్పామణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతు సాధారణ ఎన్నికల షెడ్యూల్ ప్రకటన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమా వళిని కట్టుదిట్టంగా అమలు చేయాలని జిల్లా ఎన్నికల అధికారులైన కలెక్టర్లను ఆదేశించారు. ఎన్నికల షెడ్యూల్ వెలువడిన 24 గంటలలోగా ప్రభుత్వ ఆస్తులపై గలఅన్నిరకాలవాల్ రైటింగులు, పోస్టర్లు, కటౌట్లు, హోర్డింగులు, బ్యానర్లు, జెండాలు వంటివన్నీ తొలగించి ఉండాలని ఆదేశించారు.సమావేశానికి ఆయానియోజక వర్గాల రిటర్నింగ్ అధికారులు ఎన్.ఎస్.కె.ఖాజావలీ, యం.ముక్కంటి, కె.అద్ద య్య,వై.భవాని శంకరీ,కె.భాస్కర్,జిల్లా పంచాయతీ అధికారి టి.శ్రీనివాస్ విశ్వనాథ్,నగర పాలక సంస్థ కమిషనర్ ఎస్.వెంకట కృష్ణ, కలెక్టరేట్ ఏవో కె.కాశీ విశ్వేశ్వరరావు హాజరయ్యారు.

దళితుల సంక్షేమానికి హామి ఇచ్చే పార్టీలకే ఓట్లు

-అంబేద్కర్ విగ్రహాలకు ముసుగులు వేస్తే సహించేది లేదు

పాలకొల్లు,మేజర్ న్యూస్: పివి రావు మాలమహానాడు ఆఫీస్ నందు రాష్ట్ర అధ్యక్షుడు గుమ్మాపు సూర్యవరప్రసాద్ రావు అధ్యక్షతన అత్యవసర సమావేశం జరిగింది, 2024 లో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఏ పార్టీ అయినా దళితుల అభివృద్ధి కోసం,తీసేసిన దళితుల 27 పదకాలు తిరిగి అమలుచేసి ,పనిచేస్తాం అన్న పార్టీలకే దళితులు మద్దతిచ్చి ఆ పార్టీ విజయంకోసం పనిచేస్తామని, కాదని దళితుల అభివృద్ధికి అడ్డుపడే ఏ పార్టీకైన దళితులు తగు గుణపాఠం చెప్పటానికి సిద్దంగా వుంటారని అని అన్నారు.

ఎన్నికల కోడ్ అడ్డుపెట్టుకుని అధికారులు డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాలకు ముసుగు వేస్తే సహించమని,ఎందుకంటే డా.బి.ఆర్. అంబేద్కర్ భారతదేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించిన మహా మేధావి అటువంటి రాజ్యాంగనిర్మాతవిగ్రహాలకు ముసుగువేసి అవమాన పరిచే విధంగా అధికారులు చెయ్యకూడదని తెలిపారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యదర్శిలు కొర్రపాటి వీరాస్వామి, గోడి పెద్దిరాజు,రాష్ట్ర ఉపాధ్యక్షుడు నక్కా వ్యేద వ్యాస శాస్త్రి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొన్నమండ బాలకృష్ణ,జిల్లా మీడియా అధ్యక్షుడు దేవా రాజేష్ కుమార్ ,మొగల్తూరు మండల అధ్యక్షుడు ఇంజిటి కుమార్ స్వామి, చేరుగొండి పద్మ కిషోర్,పాలకొల్లు నియోజకవర్గ కార్యదర్శి నేలపాటి రాజబాబు, లీగల్ సెల్ నాయకులు బండి సుందర్ రామ్ముర్తి, పనమట నాగబాబు, వడ్లపాటి ఇస్సాకు, తదితరులు పాల్గొన్నారు.

ప్రముఖ కవి కొప్పర్తికి 'పెద్దిబొట్ల బ్రహ్మయ్య సాహితీ పురస్కారం'

పాలకొల్లు,మేజర్‌న్యూస్: ప్రముఖ కవి,చరిత్ర పరిశోధకుడు,మంచి వ్యక్తి కొప్పర్తి వేంకట రమణ మూర్తికి, పాలకొల్లు రసధుని సాహితీ సంస్థ ప్రతిష్టాత్మకమైన పెద్దిబొట్ల బ్రహ్మయ్య స్మారకరసధునిసాహితీ పురస్కారం అందించింది.ఆదివారంపాలకొల్లులయన్స్ క్లబ్ లోకొట్టి భాస్కరరావు, అధ్యక్షత ఈసభజరిగింది. ముఖ్యఅతిథిలుగా పెద్దిబొట్ల లక్ష్మి నారాయణ, భూపతిరాజు విశ్వనాథ రాజు, రెంటాల వేంకటేశ్వరరావు, సుంకర గోపాల్ డాక్టర్ కెవిస్‌పిఎన్ వర్మ,పెనుమాక రామ్మోహన్ జె.జయదుర్గా రావు వేదికనలంకరించి 'కొప్పర్తి'రచనల విశిష్టతను కొనియాడారు.

కోశాధికారి యర్రంశెట్టి వెంకటరత్నం రసధుని స్వాగత ఉపన్యాసంతో ప్రారంభమైన ఈ పురస్కార సభలో అవార్డు గ్రహీత "శ్రీ కొప్పర్తి "పాలకొల్లు ఛాంబర్ కాలేజీలో తన ఉద్యోగ ప్రస్థానం,రసధుని సాహితీ సంస్థ తో తన అనుబంధం గుర్తుచేసుకుని అలాంటి సంస్థే సాహిత్య రంగంలో నేను చేసిన సేవలను గుర్తించి "ఈ సాహితీ పురస్కారం' నా కివ్వడం చాలా అరుదైన గౌరవంగా భావిస్తున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో రసధుని సభ్యులు వంగా నరసింహారావు సి.వి.వి.సత్య నారాయణ మూర్తి,మాడభూషి కృష్ణప్రసాద్,చేగొండిరంగా రావు, మామిడిశెట్టి శ్రీనివాసరావు, ఎల్‌బికే మూర్తిరాజు కొలాటి పెద్దిరాజు యు.పెద్దిరాజు పుత్సల నాగలింగేశ్వరరావు మండెల భాస్కరరావు శ్రియర్రా అజెకుమార్, ఇనుకొండ శేషాద్రి, రాయి సూరి బాబు చల్లా అన్నపూర్ణేశ్వర రావు మేడికొండ రామదాసు మండేల రజనీ ఎన్.లక్ష్మినారాయణ,సిద్దిరెడ్డివెంకటరత్నం, కనూరి జి బాబు,కారుమూరి సూర్యనారాయణ,కొల్లి నర్సింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

నడిపల్లిలో తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ

పెదవేగి, మేజర్‌న్యూస్ : తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ జరిగింది తాళాలు పగులగొట్టి, ఇంట్లో వెండి, బం గారు ఆభరణాలను చోరీచేశారు. పెదవేగి ఎస్ఐ వి.రాజేంద్రప్రసాద్ తెలిపిన వివరాలు ఇలాఉన్నాయి. నడిపల్లి గ్రామానికి చెందిన మేకా రమేష్ కుటుంబ సభ్యులంతా కలిసి వారంరోజుల కిందట హైదరాబాద్ వెళ్ళారు. అయితే ఇంటి తలుపులు తెరిచి ఉన్నాయని గమనించిన స్థానికులు శనివారం సాయంత్రం హైదరాబాద్లో ఉన్న రమేష్కు సమాచారం అందించారు. దీంతో ఆదివారం ఉదయానికి నడిపల్లి చేరుకున్న రమేష్ ఇంట్లో నాలుగు కిలోల బరువైన మూడు వెండి పళ్ళాలు, ఐదు కాసుల బంగారు ఆభరణాలు, రూ.ఐదువేలు నగదు చోరీకి గురైనట్లు గుర్తించి, పెదవేగి పోలీస్టేషన్లో ఫిర్యాదు చేశారు. దీనిపై కేసునమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ రాజేంద్రప్రసాద్ తెలిపారు.